విశ్వనాథుల పుష్పగిరి

# కైవారం



# కైవారం

## కవితల సంపుటి

విశ్వనాథుల పుష్పగిరి

కొలిమి ప్రచురణలు

Kaivaram
Collection of Poems

Copies - 1000
Price - 20/-

Cover page Photo Source: From Inter net
Cover page Design, DTP, Book Design & Book making
@ Vishwanadhula Pushpagiri

Vishwanadhula Pushpagiri
S/o Pichaiah Chary
Brahmana Vellemla (vill)
Narketpally (mdl)
Nalgonda (dist)
Telangaana
Pin Code - 508114

vishwanadhulapushpagiri@gmail.com
http://www.facebook.com/vishwanadula.pushpagiri
Contact: 9666067712.

First Print - 2013 February

Apsara Printing Press
Cheppal Bazar
040-65812887

ఇంద్రవెల్లి రమేష్, దాసోజు క్రిష్ణమాచారి, జ్వలిత, దెంచనాల శ్రీనివాస్, బైరాగి, జుగాష్ విలి, వేల్పూరి కామేశ్వర్ రావు, వలబోజు భాస్కరాచారి, బి.వి.ఆర్ చారి, మోత్కూరి శ్రీనివాస్, మద్దూరి మాణిక్యం చారి, అనుముల శ్రీనివాస్, దాసోజు జ్ఞానేశ్వరా చారి, పెందోట సోము, అనుముల ప్రభాకరాచారి, కాసోజు లక్ష్మీకాంతం, కన్నోజు లక్ష్మీకాంతం, మండలోజు భీష్మాచారి, అంజన్న, ద్రోణాచారి, కొత్తపల్లి సీతారామాచారి, తంగెళ్ళపల్లి కనకాచారి, కూరెళ్ళ శ్రీనివాస్, నవీన్ చారి, పాలమూరు భాస్కర్ .... ఇత్యాది రుంజ సాహిత్య కళాకారులందరికీ...

ఇందులోని కవితల్ని ప్రచురించిన చెలిమె నమస్తే తెలంగాణకు..

గోగు శ్యామల గారికి, డా॥ గురుస్వామి, జూపాక సుభద్ర, అలీ, స్కైబాబ గారికి నా కైవారాలతో...

శ్రీ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ (Chairman - Hyderabad market committee) గారికి, జి.డి.వి.యస్. మూర్తి గారికి, దేశగోని సంపత్ గౌడ్ గారికి, పల్లె రఘునాధ్ రెడ్డి గారికి,

బత్తుల ఊషయ్య గౌడ్, శ్రీకాంతన్న(చిక్కా)కు, ఇనుగుర్తి శేఖర్, బొడిగె స్వామి గౌడ్, సన్ని (జర్నలిస్ట్) లకు నా కృతజ్ఞతలతో..

యుద్ధకవి,
నేలకలలు కనే సాహిత్య సేద్యకారుడు
ప్రాణప్రదమైన **శ్రీ వేణు సంకోజు**
గారికి నా ఈ "కైవారం" అంకితం



# మళ్ళీ నేనే

ఎన్నో కన్నీటి చుక్కల కాలాల తర్వాత, మరెన్నో చీకటి రాత్రులు సిరాచుక్కలని వెంటేసుకొని గుడ్ల గూబలతో, గండు పిల్లులతో తెల్లని కాగితాల మీద సంచరించిన తర్వాత, ప్రతీ అక్షరం ఖండ ఖండాలుగా వధ్యశిలపై నరకబడ్డాక, కమ్మ కమ్మకు, కొమ్మ కొమ్మకు ఈ మజిలీ ఎక్కడాగుతుందోనని భీతిల్లిపోయాక, ఇంతేనేమో అనుకున్న ప్రతీ అమాసరాత్రి అంతులేని మరో పున్నమి పుష్యరాగాల్ని మోసుకొచ్చింది - కాలం కాగితాల మీద ఋతువుల్ని ప్రసవించింది, ఋతువులన్నీ రంగుల్ని పులుముకొని అడవిలోకి పరిగెత్తాయి. అడివంతా ఖాళీ అయ్యింది. అడవి కాలిపోయింది. ప్రతి పగటాల్ల ప్రశ్నలవాన కురుస్తుంటే అసాంజే మాయ శవపేటికలపై సమాదానాలు వెతకమంది - తుపాకులెవ్వని దగ్గరున్నయని భేతాల ప్రశ్నలేస్తుంది. భూతాల కొంపల్ల నాయక సావాసం కొంగజపం నేర్పింది, అవును రాజ్యం హింస మడుగుల్ల జలస్థంభన విద్య నేర్చుకుంటోంది, నిలువుటద్దాల నీడ నిప్పుల దారిలో నెత్తుటి ముగ్గులేస్తోంది....

కళాన్ని, కాలాన్ని వెంటేసుకొని తిరుగుతున్నాను. కాళ్ళకు కలల్ని తగిలించి కల్లలు లేని కవిత్వంకోసం ఎల్లలు దాటాను, ఎండమావుల గుండెల కింద సేదధీరాను, కుందేటి కొమ్ముల గంధాన్నిదీసి పాదాలకు పదలేపనంజేసి ప్రవరున్నయ్యాను, దిగంభరంగా అంభరాన్ని చుంభిస్తే రవి కే కే (సే) సా డు, తారలు నన్ను చుట్టుముడితే నిజం.. ఒ(త)ప్పుకున్నాను, ఏ( )కాంత గవాక్షపు మోక్షము నేనురగనని, కవి కానల మండలం నను బందించింది, అండ పిండ బ్రహ్మాండాలు, అండాండ పిండాండ బ్రహ్మాండ మండలాలు నను వెలివేసాయి, నాకు తోడుగా నడిరేయి జతకట్టింది, జైకొట్టింది, తిరుగుబాటు జెండబట్టింది...

నేనిప్పుడు చిక్కని చీకటిని ము(ద్దు)ద్ద జేసి సంచిలో దాచాను, వెన్నెల్ని అమ్ముతున్నారక్కడ, కొన్ని చందమామల్ని భుజానవేసుకున్నాను, రేపటికోసం... నాలో వెలిగే మిణుగురుల రాత్రికోసం...

**-0 -**

కోటి గండాల్ని గుండెల మీద భరించి, వాళ్ళ ఆకలిని మా కడుపుకు పిడికెడు మెతకుల్ని జేసిన మా అమ్మ కమ్మరి జంగమ్మ- అయ్య పిచ్చయ్యచారి ల కోసం.. నా సర్వస్వం నా అన్న పాండు రంగా చారి కోసం.. తనను కన్న తల్లిని కాదని, తల్లిని గన్న నేల కోసం ఆహూతయ్యిన తెలంగాణ అమర వీరులకు.. ఎర్రని మందారాల కోసం.. ఈ కైవారం...

## ఆమె

సమాంతరాలు, సగాలు
త్రిభుజాలు, చతురస్రాలు, సుదీర్ఘ చాతుర్యాలు
వీటన్నింటిని కలిపే వృత్తాలు వృత్తాంతాలు

ఏ జీవన ఊహా స్వప్నాల కోసమో
అక్కడ అంతులేని చుక్కలు అమర్చబడ్డాయి
బహుషా ఆమె విశ్వాన్ని వశపరుచుకున్న వనిత కావొచ్చు
నక్షత్ర మండలాన్ని నాసికాగ్రాన ధరించిన నారి కావొచ్చు

ప్రకృతి స్త్రీ
పుడమి స్త్రీ
నింగి కూడానేమో...

అందుకేనేమో ఈ పాలపుంతల ఆవిష్కృతాలు
ఎంత లావణ్యం..
మరెంత మనోహరం..

ఉరుములు మెరుపులు ఊపిరి నిట్టూర్పులేమో
జీవకారుణ్యాన్ని జాగృతపరిచే
ఆశా శ్వాసల ఆశ్వాసాలేమో
రాలే తారలన్నీ ఆమె పాదపూజకు కావొచ్చు
ఆ కళ్ళ తెరలు వాలినపుడు
సూర్యచెంద్రులు తెరమరుగవుతారు
ఆమె అమ్మ..
“ఆమె”లోనే అనంత సృష్టి ఉద్భవించిందేమో..

## దు:ఖపు గింజలు

అర్ధమ్మ రేతిరి అర్కలు గట్టినం, ఎద్దును ఎవుసాన్ని యేలినం, నీరెండల కన్నతిప్పల గన్నం, రాసుల రతనాలు జేసినం, కనీ...

ఉప్పునీళ్ళ ఉపాయాలు ఎర్కవట్లే
పత్తనంగనె మిత్తొస్తదనుకున్నం
కుత్కెలమీద కత్తయిదనుకోలే
రాగులు, కొఱ్ఱలు రాలిపోతుంటే
యింటెన్క జల్లల నిద్రపోతున్నయనుకున్న
నిషాన్ గూడ లేకుండయితదనుకోలే

తరిదప్పిన మడి తలపండోల్గె పల్గుతుంది
తలె బువ్వల దు:ఖపు గింజలు రాలుతున్నయి
కండ్లనీళ్ళన్ని పెయిబట్టను అలుముకుంటుంటే
నదుల నీళ్ళన్నీ తూమవుతలబడ్తున్నయి
ఒక్కొక్క చిన్కును ఒల్లేసుకుంటుంటే
ఎత్తిపోతల నన్ను పగటేషకాన్ని జేసింది

నా పుట్టుక తెలంగాణైతే
నా చావు కూడా తెలంగాణే
నా తల్లి తెలంగాణైతే
నా తుది రక్తపు బిందువూ తెలంగాణే

ఉడుకు నెత్తురు ఉస్మానియా
రావణ కాష్టం తెలంగాణ
ఈదమ్మ బోనం ఇల్లెల్లు శిగం
ముక్కలైన ముల్కీ తెలంగాణ
సద్దగట్కనొదిలి
నెత్తుటి కత్తుల్ని వెదజల్లినవాడ...
నా తల్లిని సెజ్‌లయ్యి అమ్మేవాడా...
క్రిమటోరియం నీ యింట్ల ఊదుడు పొయ్యి
ఇప్పుడు పీన్గెలు కమురుతున్న వాసనొస్తుంది
మా నాగరికతంతా నిమాశినల్లుకుంటుంది
నా తెలంగాణా త్యాగం నాగేటి సాల్లైతే
ఉద్యమం ఎల్చీనగరై పుష్పిస్తది
అమరత్వం శ్రీకాంతై నినదిస్తది

నా కలం దీప్తి తెలంగాణైతే
అక్షరం వీరతెలంగాణై ఘర్జిస్తది
వేరు తెలంగాణా కోసం ఉద్యమిస్తది

## నా గుండె తడారిన జాగ కావాలే

నగ్న చిత్రాల దగ్ధ సమూహాలు
నా వీపుపై నర్తిస్తున్నాయి
కాలాంతరాలు దాటిన కల్పనలు
మౌన కంకాళాల మీద చిగురిస్తున్నాయి
మహా ప్రళయాగ్నిని దాటిన
తిమిర సమూహాలు సజీవ సమాదులుగా మిగిలి
నిత్యం భయానక వికృత కేళిలో
అణువు అణువుల ప్రకంపనలతో చేరి
సంచలితమౌతున్నాయి
రాత్రి పైకప్పు కింద నిద్రిస్తూ
నిశబ్దంగా బుసలుకొట్టే కాళనాగులు నాతో సవాలు చేస్తున్నాయి
ప్రజాకాంక్షలన్నీ గమ్యాన్ని కోరుకుంటున్నాయి
ఉద్యమాలు నెత్తుటి దారుల దరులు కావు
పుట్టిన పొలికేకలన్నీ
పెట్టి పుట్టిన కోటల్ని ధ్వంసం చేస్తాయి
బీటలువారిన నేల కలల కన్నీళ్ళను
ఇనుప పెంజర్లు తాగుతున్నాయి
నీళ్ళు లేని చోట విషమే అమృతం
ఇవి కొత్త కథల వ్యధలేమీ కావు
నల్లగొండ గుండెల నిండా దాగున్నదదే కదా
ఇప్పుడు నీళ్ళు కాదు
నా గుండె తడారిన జాగ కావాలే
జాగల జారిపడ్డ తల్లి రతనాలు కావాలే

# లోహ మండూరం

మేము ఉత్పత్తి మూల స్థంబాలం
శ్రమ చెమట చుక్కల పరిమళాలం
మండే కొలిమిల నిప్పు కనికలమయ్యి
సౌకం తునక మీద సుత్తె, సమ్మెట దెబ్బలం
సాగిన కఱ్రులపైన
ఎలుగున కట్టిన నాగలి కొండిలం
పలుగురాయితో పదునెక్కిన బాడిసలం
జోడెడ్లకు అమిరిచ్చిన కాడికి తైరమొలలం
ఆలి ఎదురొమ్మున తాళి పుస్తెలమయ్యి
అరికాళ్ళ మునివేల్లకు మెట్టెల మెఱుపులం
రాలిన మసికట్టు సూరల సొరగొన్న పేగులం
కొమ్ము డాకలి కొనలతాకే
సత్తు రేకుల సాలీ సాలని సంసారాలం
ఇత్తడి కొప్పెరలపైన కళాయి పూతలం
ఉలి దెబ్బల ఉల్కాపోటుకు
శిల శివలింగమైనా
చిల్లరకై గుడిమెట్లను చెక్కినోళ్ళం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1855**

* * *